దుర్గంధానికి కేరాఫ్... ఎంపీడీవో కార్యాలయం

- వ్యర్థాలతో నిండిన కార్యాలయ ఆవరణ
- వీరికి పరిశుభ్రత పట్టదా...

విశాలాంధ్ర - ఆమదాలవలస: ప్రభుత్వ కార్యాలయం స్వచ్ఛతకు మారుపేరుగా ఉండాల్సిన తరుణంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎంపీడీవో కార్యాలయం దుర్గంధ భరితంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై శిక్షణలను అందించే అధికారులు ఆ కార్యాలయంలో ఉండే అపరిశుభ్రతను పరిశీలించిన పాపాన పోలేదు. సమావేశ మందిరంలో కూడా చిందరవందరిగా కుర్చీలు తిను బండారాల వ్యర్థాలు అక్కడే ఉండటం అధికారులకు పట్టదని పలు విమర్శలు ఉన్నాయి. వీరికి పరిశుభ్రత పట్టదా అని వాదన వినిపిస్తుంది. వ్యర్థాలు కార్యాల యావరణంలోనే కాకుండా సమావేశ మందిరంలో కూడా ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమైన తెలుస్తుంది. పరిసరాల పరిశుభ్రత పాటించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర పేరున కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రతి నెలలో మూడవ శనివారం కార్యాలయాలు శుభ్రంగా ఉంచాలని అధికారులను పాలకులు ఆదేశించినప్పటికీ అటువంటి దాఖలాలు ఆముదాలవలస మండల అభివృద్ధి కార్యాలయంలో కనిపించడం లేదు. కార్యాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే మండల కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు పథకాలపై శిక్షణ కార్యక్రమాల్లో శిక్షణ ఖర్చుల్లో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని సిబ్బందికి అందిస్తున్నారు. అటువంటి కార్యక్రమంలో తిన్న టువంటి ఆకులను కూడా కార్యాలయావరణంలోని వేస్తూ అపరిశుభ్రతకు ఆసరా కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల పారిశుద్ధ్యం మౌలిక వసతులు కల్పనపై సమావేశాలు నిర్వహించినప్పుడు సిబ్బందికి అందించే స్నాక్స్ ఇతర తినుబండారాలను అక్కడే పడి వేయడం వలన పారిశుద్ధ్యం నెలకొంటుంది. దీంతో దుర్గంధం వెదజల్లి అక్కడ ఉండే సిబ్బంది అనారోగ్యం పాలు పడతారని తెలిసినప్పటికీ అధికారి మౌనముద్ర వహిం చడం పలు విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వం పరిశుభ్రతపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ కనీసం అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శలు ఉన్నాయి. పాలకులు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్నప్పటికీ 30 మంది గ్రామపంచాయతీలకు అవసరమైన కార్యాలయం ఇలా దుర్గంధ భరితంగా ఉండటం అధికారులు తీరుకు నిదర్శనమని తెలుస్తోంది.

క్రీడల్లో విద్యార్థులు జాతీయస్థాయికి ఎదగాలి: ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - నరసన్నపేట: విద్యార్థులు క్రీడల్లో గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం మండలంలోని ఉర్లాంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అంతర పాఠశాలల క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అత్యవసరమని, పోటీ తత్వం పెరుగుతున్న నేటి రోజుల్లో క్రీడల్లో కూడా ఉన్నతంగా రాణించాలని అన్నారు. క్రీడల వలన ఆరోగ్యం మెరుగు పడడమే కాకుండా విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు విస్తరిస్తాయని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొందర, కూరాకుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దామోదర నరసింహులు, నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్, పీఏసీఎస్ అధ్యక్షులు ఇసా అప్పారావు, టీడీపీ నాయకులు జల్లు చంద్రమౌళి, గొద్దు చిట్టిబాబు, అడపా చంద్రశేఖర్, పూతి రమణ, డబ్బీర్ కిరణ్ చంద్ పట్నాయక్, రావాడ కృష్ణారావు, కుంభ్యాన బాబ్జి, దుల్ల ఆనంద్, ఎంఈఓ-2 పి.దాలి నాయుడు, ఉర్లాం పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో రైతులకు న్యాయం చేయండి

- ఆర్డీవో సాయి ప్రత్యూష

విశాలాంధ్ర-పోలాకి: రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన వ్యవసాయ పంటకు మిల్లర్స్ న్యాయం చేయాలని శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష అన్నారు. గురువారం ఈదులవలస జేవీ రైస్ మిల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు రైతులకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత మిల్లర్స్‌పై ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ శివ వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర- సోంపేట: రైతు సంక్షేమానికి పలు సంక్షేమ పథకాల ద్వారా నిరంతరం కృషి చేస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. ఈ మండలం మామిడిపల్లి గ్రామంలో గురువారం రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్దేశం లక్ష్యాన్ని రైతులకు వివరించారు. రైతుల తలసరి ఆదాయం మరింతగా పెంచాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. డిమాండ్ కు తగ్గ పంటలు సేంద్రీయ విధానంలో సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ప్రతినిధి మద్దిల నాగేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు మద్దు కుమార్, సురాడ చంద్రమోహన్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పలాస ఏపీ ఎన్జీఓస్ ఎన్నికలు ఏకగ్రీవం

పలాస అధ్యక్షులుగా బోనెల గోపాల్

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ సొంత మైదానం ఆవరణలో గల ఎన్జీవోస్ సంఘ భవనంలో గురువారం ఏపీ ఎన్ జీవోస్ ఎన్నికలు జరిగాయి. డిప్యూటీ అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ కమిషనర్ రాయి వేణుగోపాల్, శ్రీకాకుళం టౌన్ అధ్యక్షులు బొత్స శ్రీనివాసరావు, కోపరేటివ్ అధికారి కె.రవికుమార్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం ఆధ్వర్యంలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. పలాస యూనిట్ అధ్యక్షులుగా బోనెల గోపాల్, కార్యదర్శి బి.ఉపేందర్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ పట్నాయక్, ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరావు, ట్రెజరర్ ఉదయ్ శంకర్ పాత్రో, ఉపాధ్యక్షులు సద్గుణబాబు, కొర్ల కళ్యాణ్ బాబు, వి.త్రివేణి, యు.లత, జాయింట్ సెక్రటరీ బాలు, ప్రగడగిరి ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ సభ్యులు కే.జయరావు, రాధాకృష్ణ, జానకిరామ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో బియ్యానికి బదులు రాగులు పంపిణీ

- జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలోని రేషన్ కార్డుదారులకు ఈనెల 27 నుంచి డిసెంబర్ నెల కోటాలో బియ్యం బదులుగా మూడు కిలోల వరకు రాగులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గురువారం వెల్లడించారు. ప్రజలకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ కార్డుదారులకు డిసెంబర్ కోటాలో బియ్యానికి బదులుగా మూడు కిలోల వరకు ఉచితంగా రాగులు అందించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాగులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి రేషన్ దుకాణంలో రాగుల పంపిణీకి ఏర్పాట్లు పూర్తయ్యాయని, లబ్దిదారులు తమ రేషన్ కార్డులతో సంబంధిత దుకాణాలకు వెళ్లి తీసుకోవాలని కోరారు.

డిసెంబర్ పెన్షన్ సొమ్ము విడుదల

విశాలాంధ్ర - కొత్తూరు: డిసెంబర్ నెలకు సంబంధించి సామజిక పెన్షన్‌ల నగదు విడుదల అయిందని ఎంపీపీడీ నిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 10562 లబ్ధిదారులు (పెన్షనర్‌లు) నగదు 46263000 రూపాయలు కాగా కొత్తగా స్పౌస్ కోట క్రింద మండలంలో కొత్తగా 12 మంది మహిళలకు పెన్షన్‌లు మంజూరైనట్టు తెలిపారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా డిసెంబర్ ఒకటో తేదీన లబ్ధిదారులకు నగదు అందజేస్తామని ఆమె తెలిపారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాతలు 40 క్రీడా దుస్తులను క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ మేరకు గురువారం వెలగల శ్రీనివాసరావు,బెందాళం విజయ్ కృష్ణ,ఆర్థిక సహకారంతో సుమారు రూ. 14 వేలు విలువచేసే క్రీడా దుస్తులను ఎంఈఓ-2, ప్రధానోపాధ్యాయుడు సనపల రామకృష్ణ ,విద్యా కమిటీ చైర్మన్ బల్లెడ శ్రీపతి, వైస్ చైర్మన్ బి ధర్మారావు చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడి లు సుహాస్ కుమార్,జలజాక్షి తదితరులు పాల్గొన్నారు.

రైతు ప్రయోజనానికే "రైతన్న మీకోసం"

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రైతుల ప్రయోజనం కోసమే రాష్ట్ర ప్రభుత్వం "రైతన్న మీకోసం" కార్యక్రమం చేపడుతుందని మండల ప్రత్యేక అధికారి ఆర్.గడ్డమ్మ, ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్ర కుమార్ అన్నారు. గురువారం మండలం గండిపేట గ్రామంలో "రైతన్న మీకోసం"వారోత్సవాలు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో యాంత్రీకరణ విధానం, సాగునీటి యాజమాన్యం, నీటి భద్రతనుండి ఏగ్రి టెక్ వరకు వివరించారు. ప్రభుత్వం అమలు చేసే ఐదు సూత్రాలను రైతులకు తెలియజేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

రైతు అభ్యున్నతే ప్రభుత్వం ధ్యేయం: ఎమ్మెల్యే మామిడి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: రైతన్నల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మండలంలో గల మర్రిపాడు సి గ్రామంలో గురువారం జరిగిన "రైతన్న మీకోసం "కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నాదని అనేక అంశాలపై మాట్లాడారు. స్థానిక ప్రజలు అందించిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పాతపట్నం ఎఎంసి చైర్మన్ ప్రతినిధి బైరిసింగి దినకర్, పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, స్థానిక సర్పంచ్ రవ్వల అనురాధ, రవ్వల గణపతి రావు, మాజీ మండల అధ్యక్షులు బైరసింగి లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనపాన రాజశేఖరరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు బస్వ పరమేశ్వర్ రెడ్డి, మహిళా నాయకురాలు ధరణి, మాజీ సర్పంచ్ బూర్లె లలిత కుమారి, జాడుపల్లి ఎంపీటీసీ ప్రతినిధి పైడి రాజు, తహశీల్దారు పాపారావు, ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, అధికారులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే..

పౌర సమాజం మౌనం వీడి స్పందించాలి
వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల పిలుపు

విశాలాంధ్ర - విశాఖ: ఆదివాసీలను, వారికి అండగా నిలబడిన మావోయిస్టులను రాజ్యాంగానికి, క్రిమినల్ చట్టాలకు విరుద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ కౌంటర్ల పేరుతో కాల్చి చంపుతున్నాయని వక్తలు విమర్శించారు. వామపక్ష పార్టీలు, పౌర, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ సరస్వతీ పార్కు నుండి జగదాంబ జంక్షన్ మీదుగా కలెక్టరాఫీసు వరకూ ఎన్‌కౌంటర్లకు నిరసనగా ప్రదర్శన జరిగింది. అడవుల్లోని సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లకు, పీసా చట్టానికి, అటవీ హక్కుల చట్టానికి, పర్యావరణ చట్టాలకు వ్యతిరేకంగా వందకు పైగా ఒప్పందాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుదుర్చుకున్నాయని అన్నారు. ఈ ఒప్పందాల అమలుకు ఆటంకంగా ఉన్నారని ఆదివాసీలను, మావోయిస్టులను చట్ట విరుద్ధంగా చంపుతున్నారని ధ్వజమెత్తారు. ఒకవైపు మావోయిస్టులను కాల్చి చంపుతూ మరో వైపు పెద్ద ఎత్తున అడవుల్లో లక్షలాది చెట్లను నరికి వేస్తున్నారని, పెద్ద ఎత్తున మైనింగ్ కార్యకలా పాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు జె.వి. సత్యనారాయణమూర్తి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వై.కొండయ్య, పార్టీ విశాఖ, విజయనగరం జిల్లాల ఏరియా కమిటీ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, సిపిఐ విశాఖ జిల్లా సమితి కార్యదర్శి షేక్ రహమాన్, ఎస్.యు.సి.ఐ. నాయకులు గోవిందరాజులు, ఎంసిపిఐ నాయకులు పట్నాయక్, పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు ఎం.లక్ష్మీ, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు టి. శ్రీరామమూర్తి, సిపిఐ ఎంఎల్ ప్రజా పోరు నాయకులు మహిత, న్యాయవాది కె.పద్మ, న్యాయవాదులు పల్లెటి అప్పారావు, చలం, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె. నిర్మల, సిపిఐ జిల్లా సమితి సహాయ కార్యదర్శి పి.చంద్రశేఖర్, సత్యనారాయణ, దళిత హక్కుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జెవి ప్రభాకర్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శి రోహిణి, కార్యదర్శి ఇందిర, జాతీయ మహిళా సమాఖ్య ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు. జిల్లా కార్యదర్శి బేగం, అధ్యక్షురాలు వనజ, మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం పూర్వ అధ్యక్షులు కె. రవి, నగర కన్వీనర్ ఈసర లక్ష్మి, కో కన్వీనర్ రూప, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు డి.ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, ఐ.ఎఫ్.టి.యు. జిల్లా ఉపాధ్యక్షులు ఎం.తిరుపతిరావు, కార్యదర్శి సిహెచ్.వెంకట్రావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు అచ్యుతరావు, కార్యదర్శి రాంబాబు, దళిత హక్కుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నెయ్యల నాగభూషణ రావు, సిహెచ్ కాసుబాబు, ఏఐటియుసీ జిల్లా అధ్యక్షులు ఎం.మన్మధరావు, జిల్లా ఉపాధ్యక్షులు జేడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బయో సిఎన్‌జి, బయోమైనింగ్ ప్లాంట్ల నిర్వహణ సంతృప్తికరం

- కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ, స్వచ్ఛ భారత్ మిషన్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డ్‌లో గల బయో సిఎన్‌జి (బయో గ్యాస్), బయో మైనింగ్ ప్లాంట్ల నిర్వహణ సంతృప్తినిచ్చిందని, బయో మైనింగ్ ఫిబ్రవరి నెలాఖరుకు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని, కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖా, స్వచ్ఛభారత్ మిషన్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా అధికారులకు సూచించారు. గురువారం ఆమె కాపులుప్పాడలో గల డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న బయో గ్యాస్, బయో మైనింగ్ ప్లాంట్లను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ కాపులుప్పాడలోని బయో గ్యాస్ ప్లాంట్ ఎప్పుడు మొదలైందని, రోజులో ఎన్ని టన్నులు గ్యాస్ ఉత్పత్తి జరుగుతుందని, గ్యాస్ రేటు ఏ విధంగా ఉందని, బయో గ్యాస్ ప్లాంట్‌కు వ్యర్థాలను ఏ విధంగా సేకరిస్తున్నారని ఆరా తీశారు. బయో గ్యాస్ ప్లాంట్ నిర్వహిస్తున్న వైజాగ్ బయో ఎనర్జీ ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కేఎస్ రాజు మాట్లాడుతూ రోజుకు 30 టన్నుల వెజిటబుల్, ఫుడ్ వేస్ట్ ప్లాంట్‌కు వస్తుందని, వాటి ద్వారా సుమారు 1000 కేజీలు బయో సిఎన్‌జి (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) ఉత్పత్తి జరుగుతుందని, 30 వేల లీటర్లు లిక్విడ్ ఫెర్మెంటెడ్ ఆర్గానిక్ మెన్యూర్ ఉత్పత్తి జరుగుతుందని, అది రైతులకు, నగరంలో జీవీఎంసీ అభివృద్ధి చేస్తున్న గార్డెన్‌లకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎస్‌వి నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎల్.రవి కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ పిఎస్ఆర్ మూర్తి, శానిటరీ సూపర్వైజర్ రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్న ప్రసాదానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి నిత్యాన్న ప్రసాద పథకానికి లక్ష రూపాయలు విరాళంగా భక్తులు సమర్పించారు. విజయవాడకు చెందిన రామక్రిష్ణ, నూకరత్నం దంపతులు రూ.1,00,116/- విరాళంగా సీనియర్ గుమాస్తా సూర్యనారాయణకు అందజేశారు. దాతలకు ఎటువంటి సమాచారం కావాలన్నా 9491000635 నెంబర్‌కు సంప్రదించవచ్చన్నారు.

బంగాళాఖాతంలో తుఫాన్

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: నైరుతి బంగాళాఖాతంలో తుపానుకు 'దిట్వా'గా నామకరణం చేశారు. ఉత్తర వాయువ్య దిశగా కదులుతున్న దిట్వా తుపాను ఈనెల 30కి తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాలకు సమీపించనున్న తుపాను శుక్రవారం నుంచి కోస్తాంధ్రలో 35-45 కి.మీ వేగంతో ఈదురు గాలులు అన్ని పోర్టుల్లో రెండో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ నెల 30న ఆయా జిల్లాలకు అత్యంత భారీ వర్ష సూచన, 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని విశాఖ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

పోలీస్ కమిషనరేట్‌లో రికవరీ మేళా

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: విశాఖపట్నం పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి పోలీస్ కమిషనరేట్లో నిర్వహించిన రికవరీ మేళాలలో పాల్గొన్నారు. దొంగిలించబడిన వస్తువులను ప్రజలకు అప్పగించారు. ఈ మేళాలలో నెలవారీగా స్వాధీనం చేసుకున్న విలువైన ఆస్తులు, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, బంగారు ఆభరణాలు, ఇతర దొంగతనం కేసుల్లో రికవరీ చేసిన వస్తువులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ అక్టోబర్ 2025లో విశాఖపట్నం నగరంలో వివిధ ఆస్తి నేరాల కింద మొత్తం 83 ఆస్తి నేరాల కేసులు నమోదయ్యాయన్నారు. డిసిపి (క్రైమ్స్) సమర్థవంతమైన పర్యవేక్షణలో 58 కేసులను గుర్తించి, వివిధ విభాగాలలో 77 మంది నేరస్థులను అరెస్టు చేసి, రూ.37,03,480/- విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నామన్నారు. పైన పేర్కొన్న ఆస్తితో పాటు రూ.75,00,000/- విలువైన 500 మొబైల్‌లను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తం రూ.1,12,03,480/- విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు.

తర్లువాడలో "రైతన్న మీకోసం"

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో "రైతన్న మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకు కూరల సాగు చేస్తున్న రైతులను కలిసి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అల్లంసెట్టి మోహన్‌రావు, సర్పంచ్ బి.ఆర్.బి నాయుడు, తాత్రాజు అప్పారావు, బాలి అయ్యప్ప, మజ్జి సన్యాసి నాయుడు, వ్యవసాయ శాఖ హార్టికల్చర్ అధికారి దేవి, వెటర్నరీ ఏహెచ్ సుజాత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో ముఖాముఖి మాట్లాడారు. వ్యవసాయ రంగంలో వేగంగా మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల ఎంపిక, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్‌పై వివరించారు. ఆకు కూరల సాగులో రబీ డ్రై సోయింగ్ విధానం అమలు చేయాలని సూచించారు. ఈ పద్ధతిని అనుసరిస్తే భూమిలో పోషక విలువలు పెరిగి, సేంద్రీయ కార్బన్ స్థాయిలు మెరుగుపడుతాయని రైతులకు తెలియజేశారు.

సర్వే ఆఫ్ ఇండియాతో ఏయూ అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర - విశాఖపట్నం: సర్వే ఆఫ్ ఇండియాతో ఆంధ్ర విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం చేసుకుంది. గురువారం పాలకమండలి సమావేశం మండలంలో ఒప్పంద పత్రాలపై ఏయు వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి.రాజశేఖర్ సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, సర్వే ఆఫ్ ఇండియా అడిషనల్ సర్వేయర్ జనరల్ జి.వరుణ కుమార్‌లు సంతకాలు చేశారు. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంతో పరిశోధన, ఇంటర్న్ షిప్ కల్పనతోపాటు సర్వే ఆఫ్ ఇండియాకు సంబంధించిన సమాచారాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అందించనున్నారు. ఈ అవగాహన ఒప్పందం ఐదు సంవత్సరాల కాలానికి చేసుకున్నారు. సర్వే ఆఫ్ ఇండియాలో అర్హత కలిగిన సిబ్బందికి ఎం.ఈ, ఎంటెక్, పీహెచ్డీ వంటి కోర్సులను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పూర్తిచేసే అవకాశం కల్పిస్తారు. యూజీ, పిజీ విద్యార్థులకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ జియో ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీలో ఇంటర్న్ షిప్ అవకాశం కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఆచార్య వజీర్ మహమ్మద్, ఆచార్య డి.లలిత భాస్కరి, సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ బి.సి. పరీడా, వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గీతంలో బిజినెస్ ఇన్నోవేషన్స్‌పై సదస్సు

విశాలాంధ్ర - మధురవాడ: సుస్థిర సమాజ అభివృద్ధికి సరికొత్త వాణిజ్య నమూనాలు అనే అంశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి 150 మందికి పైగా పరిశోధకులు, పారిశ్రామిక వేత్తలు, ప్రణాళికా నిపుణులు, వాణిజ్య నిపుణులు ఈ సదస్సుకు హాజరయ్యారు. అమెరికాలోని పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ అనగప్ప గుణశేఖరన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తూ కర్బన ఉద్గారాలను తగ్గించే విధంగా, సమాజ హితంగా, డిజిటల్ పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నూతన వాణిజ్య నమూనాలను రూపొందించుకోవలసి ఉంటుందన్నారు. వ్యర్థాల నుంచి రీసైక్లింగ్ పద్ధతిలో సంపదను సృష్టించే విధంగా సర్క్యులర్ ఎకానమి ప్రపంచ దేశాలకు అవసరమన్నారు. నూతన వ్యాపారాలు పర్యావరణానికి మేలు చేసేవిగా ఉన్నప్పుడే దీర్ఘకాలం మనుగడ సాగించగలవన్నారు. సుస్థిర అభివృద్ధి నినాదం ప్రస్తుతం నిర్వాహణలో ఉన్న పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు ఎదగడానికి ఒక మంచి అవకాశంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో హాంగ్‌కాంగ్ విశ్వవిద్యాలయం డిజిటల్ ఇన్నోవేషన్ నిపుణుడు డాక్టర్ కె.ప్రసన్న, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్, నిర్వాహక కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ రాజా.పి.పప్పు, సదస్సు సహ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.సాయి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

POLICE NOTICE

In connection with Chennai CBCID, ATC CBCID, ATC Cr. No. 09/2004, registered under Sections 3(2)(a), 4(1), 5(1), and 6(1) of the Immoral Traffic (Prevention) Act, the accused, Padma @ Kandaveli Sathayavathy, W/o (Late) Acha Rao, residing at Banoji Thotta, Balacheruvu Road, Near Vivekananda Public School, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh has been declared as a Proclaimed Offender. During the course of inquiry, it was found that the accused had left her known address and was deliberately absconding to evade the execution of the warrant, and local enquiries confirmed that she was concealing herself to avoid arrest. In Chennai CBCID, ATC Cr. No. ATC Cr. No. 09/2004 taken on file as C.C. No. 240/2014, the said accused was required to appear before the Court on 30.12.2025 at 10.00 a.m., but she failed to do so. Hence, the Hon'ble Judicial Magistrate Court-I, Thiruvallur has ordered the issuance of a Proclamation under Section 82 Cr.P.C., directing the accused to appear before the Court within the time specified.

By order
JM I court, Thiruvallur

ఎన్ఎస్ఎస్ వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ యూనిట్ స్పెషల్ క్యాంపు నాలుగోవ రోజు చినముషిడివాడలో విజయవంతంగా జరిగిందని ప్రోగ్రాం ఆఫీసర్ డిఎస్ ప్రదీప్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టి. థియోఫిలస్, ప్రిన్సిపల్ ఎన్ ఇ ఫ్లోరా ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులో మెడికవర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హర్షనందన్, డాక్టర్. సోమేశ్వర రావు, మెడికల్ క్యాంపు ఇన్చార్జ్ కిరణ్ కుమార్ పాల్గొని క్యాన్సర్ టెస్ట్ (సర్వేకల్ క్యాన్సర్) ఈసీజీ(2డీ ఎకో టెస్ట్), ఆర్ బీ సీ(షుగర్ టెస్ట్), బీపీ, తదితర జనరల్ మెడిసిన్స్ అందించారు. పుష్పగిరి కంటి హాస్పిటల్ వైద్యులు సోమేశ్వర రావు టీమ్ ఆప్తమాలిక్ డి ఓ ఏ ద్వారా కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో 160 మంది ఉచితంగా చెకప్ చేపించుకున్నారు. చిన్నముసిడివాడ లేఅవుట్ సెక్టార్ 3, 4, 5 నుండీ, బీసీ కాలనీ నుండీ ప్రజలు పాల్గొన్నారు. సత్యానగర్ జీవీఎంసీ పార్క్ పెద్దలు సహకరించారని ప్రదీప్ తెలియజేశారు.

పెంటమాంబ అమ్మవారికి బూరి విరాళం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: శ్రీ పెంటమాంబ అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేస్తున్న ఉప ఆలయములు పునర్నిర్మానానికి కీర్తిశేషులు ధర్మాల అప్పయ్యమ్మ చిన్న కన్నయ్య జ్ఞాపకార్థం వారి మనవడు మద్ది ఈశ్వరరావు మంగ వేణి దంపతులు 1,00,116 (ఒక లక్ష నూట పదహారు

రూపాయలు) పెదవాల్తేరు గ్రామస్తులు విరాళం ఇచ్చారు. ఈ విరాళంతో పెంటమాంబ, శ్రీ మహాశక్తి, భూలోకమ్మ, దుర్గాలమ్మ, కుంచమ్మ,శ్రీ శక్తి, శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని శ్రీ పెంటమాంబ ఆలయ కమిటీ, నెల్లిముక్కు గ్రామపంచాయతీ పెద్దలు తరఫు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

వైభవంగా ప్రారంభమైన తొలి మార్గశిర గురువారం

విశాలాంధ్ర - వన్‌టౌన్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా గురువారం తెల్లవారుజామునుండే కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో తొలి గురువారం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజా దంపతులు పంచామృత అభిషేకాలతో పూజలు ప్రారంభించారు. ఆలయ ఈవో శోభారాణి, ఉత్సవ కమిటీ

సభ్యులు అమ్మవారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయంలో పూజ అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న మండపంలో ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారని మొదటి గురువారం అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ముందు జాగ్రత్తతో అధికసిబ్బంది తో పాటు ప్రత్యేక ఏర్పాట్లు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక కార్పొరేటర్ , కూటమి నేతలు, పోలీసు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు..

ఐక్యూ 15 స్మార్ట్‌ఫోన్ విడుదల

విశాలాంధ్ర - విశాఖపట్నం: అధిక పనితీరు గల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ బుధవారంనాడు తన ప్రీమియం ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్ ఆఫ్ ది ఇయర్ - ఐక్యూ 15ను విడుదల చేసింది. అత్యున్నత స్థాయి హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్ సామర్థ్యాలను కలిపి, ఐక్యూ 15 అనేది తమ స్మార్ట్‌ఫోన్ నుండి ఎక్కువ ఆశించే యువ నిపుణుల కోసం నిర్మించిన మల్టీ టాస్కింగ్ పవర్‌హౌస్ - అది పని ఉత్పాదకత, సామాజికీకరణ లేదా వినోదం కావచ్చు. భారతదేశంలో ఫ్లాగ్‌షిప్‌ల కోసం బార్‌ను పెంచుతూ, ఐక్యూ 15 పరిశ్రమలోని అత్యుత్తమ శామ్‌సంగ్ 2కే ఎం14 లీడ్ ఓఎల్ఈడీ డిస్‌ప్లేను కలిగి ఉంది. ఇది మొదటిసారిగా ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌కు వస్తోంది. ఇది 2600 నిట్స్ (హెచ్‌బీఎం)తో భారతదేశంలోని అత్యంత ప్రకాశవంతమైన డిస్‌ప్లేను, ఏదైనా అంతర్గత లేదా బాహ్య వాతావరణంలో అల్ట్రా-వివిడ్ క్లారిటీ కోసం అసాధారణమైన 6000 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్‌నెస్‌ను అందిస్తుంది. సాటిలేని వేగం, సామర్థ్యం కోసం భారతదేశపు అత్యంత వేగవంతమైన స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 ప్రాసెసర్, ఐక్యూ యాజమాన్య సూపర్‌కంప్యూటింగ్ చిప్ క్యూ3 ద్వారా ఆధారితం. ఐక్యూ 15 ధర 12 జీబీ ం 256 జీబీ వేరియంట్‌కు రూ.72,999, 16 జీబీ ం 512 జీబీ వేరియంట్‌కు రూ.79,999. ప్రీమియం ఫ్లాగ్‌షిప్ రెండు సొగసైన రంగులు మాట్టే బ్లాక్ ఆల్ఫా ఎడిషన్, లెజెండ్ ఎడిషన్ ట్రిమ్‌లెస్ వైట్‌లో లభిస్తాయి.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - ఆనందపురం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 3 సింహాచలనాయుడు ఆదేశాల మేరకు ఆనందపురం 33/11 కెవి సబ్ స్టేషన్ నందు పెద్దిపాలెం ఫీడర్, బోని ఫీడర్ శుక్రవారం మెయింటెనెన్స్ పనులు ఉన్నందున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఆ కారణంగా మండలంలోని, ఆనందపురం, బీపీ కల్లాలు, పొడుగుపాలెం, కుసులవాడ, జగన్నాథ పురం, వెంకటాపురం, చందక, గొట్టిపల్లి చిన్నయ్య పాలెం, రామునాయనిపేట, రేగానిగూడెం, ముకుందపురం కోలని తదితర ప్రాంతాల గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏఈ అప్పలనాయుడు తెలిపారు.

వీధి కుక్కల నియంత్రణ సిబ్బందికి యాంటీ రాబిస్ వ్యాక్సిన్

- సిటీ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎల్.రవికుమార్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు వీధి కుక్కల నియంత్రణ సిబ్బందికి రాబిస్ వ్యాధి రాకుండా ముందస్తుగా యాంటీ రాబిస్ వ్యాక్సిన్ జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం వేయడం జరిగిందని జీవీఎంసీ సిటీ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎల్.రవికుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా సిటీ వెటర్నరీ అధికారి మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలోగల 50 మంది వీధి కుక్కలను పట్టుకునే సిబ్బందికి, శస్త్ర చికిత్సలు నిర్వహించే వారికి రాబిస్ వ్యాధి రాకుండా ముందస్తుగా యాంటీ రాబిస్ వ్యాక్సిన్ టీకాను జంతు సంరక్షణ సేవా సంఘం సభ్యులతో కలిసి వేయించడం జరిగిందని తెలిపారు. జీవీఎంసీ వెటర్నరీ సిబ్బంది వీధి కుక్కలను పట్టుకునేటప్పుడు, శస్త్ర చికిత్సలు నిర్వహించినప్పుడు మానవతా దృక్పథంతో ప్రవర్తించి

పట్టుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో సహాయ వైద్యాధికారి డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్, జంతు సంరక్షణ సేవా సంఘం సభ్యులైన శారద, ప్రమోద్, కుసుమ, శ్రీదేవి, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక శిక్షణల ద్వారా బీఎల్వోలకు అవగాహన కల్పించాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ల ఆదేశాల మేరకు చేపట్టే అన్ని రకాల ప్రక్రియలపై, అంశాలపై బీఎల్వోలు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, ఆ మేరకు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు క్రమం తప్పకుండా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో స్థానిక కలెక్టరేట్ వీసీ హాలు నుంచి భాగస్వామ్యమైన కలెక్టర్ విశాఖపట్టణం జిల్లాకు సంబంధించిన అన్ని అంశాలను వెల్లడించారు. ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, మ్యాపింగ్ ప్రక్రియలు, ఇతర అంశాలపై నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి అధికారులకు శిక్షణ సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. తాజాగా ఈ నెల 25వ తేదీన బీఎల్వోలకు శిక్షణ అందించా

మన్నారు. ఎప్పుడొచ్చిన దరఖాస్తులను అప్పుడే పరిశీలించి తగిన చర్యలు చేపడుతున్నామని, పెండింగ్ లేకుండా చూసుకుంటున్నామని చెప్పారు. జిల్లాలో ఒక ఈఆర్వో, ఒక ఏఈఆర్వో స్థానాలను భర్తీ చేయాల్సి ఉందని సీఈవో దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎలక్షన్ డీటీలు, ఎలక్షన్ సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేద గిరిజన అంధులకు వైద్య సేవ చేస్తా

వైద్యవిద్యను అభ్యసిస్తున్న గిరిజన బిడ్డ డాక్టర్ సింగం ప్రీతి

విశాలాంధ్ర- విశాఖపట్నం: సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే ఆర్యోక్తిని దృష్టిలో ఉంచుకుని విశాఖ మన్యంలో కనీస వైద్య సౌకర్యాలు లేని గిరిజన పల్లెల్లో, తండాల్లో ఉంటున్న పేద గిరిజన అంధులకు తన పరిధిలో విస్తృతమైన నేత్ర వైద్య సేవలు అందించి వారికి కంటి చూపు తెప్పించడమే

లక్ష్యంగా తాను ఎంఎస్ ఆప్తాల్మజీ విద్యను అభ్యసిస్తున్నట్టు గిరిజన బిడ్డ డాక్టర్ సింగం ప్రీతి తెలిపారు. ఆమె తన అమూల్యమైన జీవిత లక్ష్యాన్ని చెబుతూ అన్ని రంగాల్లో వెనకబడ్డ తమ గిరిజన ప్రాంతంలో పౌష్టికాహారం, ఆరోగ్య అవగాహన లేక ఎంతో మంది గిరిజనులు కంటి చూపును కోల్పోతున్నారని, అటువంటి వారికి మంచి వైద్యం అందించి వారి కంటి చూపును రక్షించడమే తన లక్ష్యమని ఆమె చెప్పారు. విశాఖపట్నం పోర్టు అథారిటీలో ట్రాఫిక్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ గా పనిచేస్తున్న గిరిజన అధికారి సింగం నూకవెంకట అప్పలరాజు మరియు సింగం రమణమ్మ(లేటు)ల కుమార్తె డాక్టర్ సింగం ప్రీతి అహోరాత్రులు శ్రమించి తాను కలలు గన్న వైద్య విద్యను దిగ్విజయంగా అభ్యసిస్తోంది. ఈమె తన లక్ష్యమైన వైద్య వృత్తి చేపట్టాలనే లక్ష్యంతో, కఠోర పరిశ్రమతో టెన్త్ క్లాసులో 10/10 మార్కులతోను, ఇంటర్ మీడిమీడియట్ బైపిసి గ్రూపులో 94.3 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి తదుపరి విజయవాడ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ లో ఎంబిబిఎస్ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. తదనంతరం ఆమె ఇప్పుడు విజయనగరం నెలిమర్ల మిమ్స్ వైద్య కళాశాలలో ఎంఎస్ ఆప్తల్మజీ చదువుతూ కంటి కార్నియా విభాగంలో పరిశోధన చేయాలని కృషి చేస్తోంది. తాను నేత్ర వైద్యంలో మంచి ప్రతిభ కనబరిచి సమీప భవిష్యత్తులో వెనుకబడ్డ గిరిజన ప్రాంతంలోని అంధులైన గిరిజన ప్రజలకు తన శాయశక్తులా కృషి చేసి వారికి మంచి వైద్య సేవలు అందించడంతో పాటుగా వారికి చూపు తెప్పించేందుకు ప్రయత్నిస్తానని చెపుతోంది. ఆమె ఉన్నత సంకల్పం నెరవేరితే ఎంతో మంది పేద గిరిజన అంధులకు మరక చూపు వచ్చి వారి జీవితాలు వెలుగులతో నిండుతాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

లో వోల్టేజీ సమస్య పరిష్కరించండి : ఏపిఈపిడిసిఎల్ ఎస్ఈకి వినతి

విశాలాంధ్ర - గాజువాక: అగనంపూడి పునరావాస కాలనీలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని అనకాపల్లి ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. అగనంపూడి పునరావాస కాలనీలో విద్యుత్ సమస్యలపై గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుని కలవగా ఆయన ఎస్ఈకి

లెటర్ ఇవ్వడం జరిగిందని ఆ లెటర్ పట్టుకొని అనకాపల్లి ఎస్ఈ, ఆర్ఇసిఎస్ ఎండి జి.ప్రసాద్‌ని ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, 85వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు బందారు చందు రమేష్ కలిసి ఈ విజ్ఞాపన చేశారు. అగనంపూడి నిర్వాసిత కాలనీలో సుమారు 20 గ్రామాలు ఉన్నాయని, 20 వేల సర్వీసులు ఉన్నాయని గతంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కి విద్యుత్ సర్వీసులు పెరిగి లో వోల్టేజ్ వల్ల టీవీలు, ఫ్రిజ్‌లు, బల్బులు పోతున్నాయని అన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ పెంచాలని, విద్యుత్ తీగలు నాణ్యమైనవి వెయ్యాలని, ఎలక్ట్రికల్ పోల్లు చాలా చోట్ల వేయవలసి ఉందని వినతిలో కోరారు. ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదాలకు మెరుగైన సేవలు అందించడమే మా ధ్యేయమని టిడ్కో ,రాజీవ్ గృహ కల్పన కాలనీలో ఈమధ్య రెండు సబ్ స్టేషన్‌లు నిర్మించడం జరిగిందన్నారు. అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీ నిర్వాసితుల నాయకులు బలిరెడ్డి శ్రీను, ఐఆర్పిఎస్ అప్పారావు, విందుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - భీమిలి: సిఐటియు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని చిట్టి వలస సిఐటియు ఆఫీసు వద్ద గోడపత్రికని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటి యు భీమిలి జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ డిసెంబర్ 31 తేదీ నుండి జనవరి 4 వరకు మొట్టమొదటిసారిగా విశాఖపట్నంలో సిఐటియు అఖిలభారత మహాసభలు జరుగుతున్నాయని కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభలు జయప్రదం చేయాలన్నారు. ఈ సభకు దేశవ్యాప్తంగా 1600 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని వివిధ దేశాల నుండి కార్మిక వర్గానికి నాయకత్వం వచ్చినటువంటి నాయకులు హాజరవుతున్నారని అందుకని ఈ మహాసభలు జయప్రదం చేయాలని ప్రజలకి కార్మికులకు విజ్ఞప్తి చేశారు. భీమిలి జోన్ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు మాట్లాడుతూ డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు శ్రామికు ఉత్సవ పేరుతో సాంస్కృత సంబరాలు నిర్వహిస్తున్నారని జనవరి 4వ తేదీ నాడు ఆర్కే బీచ్ బీచ్

దగ్గర భారీ ర్యాలీ పెద్ద ఎత్తున బహిరంగ సభ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు నేలాతి రాము, ఆటో యూనియన్ నాయకులు పల్ల పెంట రాజు, నమ్మ నాయుడు, బమ్మిడి రమణ తదితర కార్మికులు పాల్గొన్నారు.

మేలుజాతి పశు దూడలను పుట్టించడమే లక్ష్యం

డిఎల్‌డిఏ చైర్మన్ వెంకటప్పడు

విశాలాంధ్ర - పద్మనాభం: బి.తాళ్ళవలస గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో ఉచిత పశు గర్భకోశ చికిత్స వైద్య శిబిరాన్ని విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ గాడు వెంకటప్పడు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా డి ఎల్ డి ఏ చైర్మన్ వెంకటప్పుడు మాట్లా డుతూ మేలు జాతీ పెయ్యి దూడలను పుట్టించడం కొరకు గోపాల మిత్రలు లక్ష్యాలు పెట్టుకోవాలి అని సూచించారు. లింగ నిర్ధారణ 90శాతం ఖచ్చితత్వంతో పెయ్యి దూడలు పుట్టించడం, మేలు జాతి పెయ్యి దూడలు పుట్టించడం ద్వారా పాలదిగబడి తద్వారా రైతుల ఆధాయం పెంపొం దించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంగం చైర్మన్ గాడు వెంకటప్పడు, జెడి డాక్టర్ డి.శంకర్రావు ,జెడి అగ్రికల్చర్ అప్పలస్వామి,డాక్టర్ ఎం చంద్రశేఖర్,డాక్టర్ ఎస్ శ్రీనివాస్ రావు ఏడి డాక్టర్ సునీల్,డాక్టర్ మదీనా ప్రసాద్,డాక్టర్ మహేష్, డాక్టర్ సౌజన్య,డాక్టర్ అనూష మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిన్నింటి జగన్నాథం, సింగనబంద సర్పంచ్ గాడు వెంకటనారాయణ, మజ్జిపేట మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు గోపాల మిత్రులు, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురంలో 80 కేజీలు గంజాయి స్వాధీనం

మాటువేసి పట్టుకున్న విశాఖపట్నం ఈగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కళ్యాణి

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం వెల్లంకి గ్రామంలో 80 కేజీల గంజాయి ముగ్గురు వ్యక్తులను పట్టుకొని ఆనందపురం పోలీసులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి ఒరిస్సా రాష్ట్రం, మల్కాజిగిరి నుండి అనకాపల్లి గంజాయితో వెళుతున్న వాహనాన్ని విశాఖపట్నం ఈగల్ టీం సిఐ కళ్యాణి ,ఆర్ ఐ ధనుంజయ నాయుడు వారికి అందిన సమాచారం మేరకు వెల్లంకి గ్రామంలో గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు ఉన్నట్లు తెలియడంతో మాటు వేసి వారిలో కొర్ర శ్రీను 42 ,పాడేరు, డి .రమణమూర్తి 37, నిర్మతి విలేజ్, జి మాడుగుల మండలం, వంటాల సూరిబాబు 28, గన్నరపుట్ట జి మాడుగుల గ్రామం, చెందిన వారిని పట్టుకున్నారు. ఈ ముగ్గురు వ్యక్తులు అనకాపల్లిలో ఉంటున్న రాజుకు గంజాయి డెలివరీ ఇవ్వడానికి వెళుతున్నట్టు సమాచారం అయితే పోలీసులు చాకచక్యంగా వారి వద్ద నుంచి 80 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని తెలిపారు.

టీడీపీ అంటే తెలుగు దండుపాళ్యం

- వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: టీడీపీ అంటే తెలుగు దండుపాళ్యంగా మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో మాట్లాడారు. మహిళా సంక్షేమశాఖ మంత్రి పీఏ మహిళా ఉద్యోగిపై వేధింపులు చేస్తున్నారని, ఫిర్యాదు చేసినా పోలీసులు

పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం కోసం పెద్ద ఎత్తున డబ్బులు దండుకున్న మంత్రి పీఏ.. డబ్బులు అడిగితే టీడీపీ నేతల పక్కలోకి రావాలని వేధించం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.

అప్పన్నకు వైభవంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి సన్నిధిలో వైభవంగా ఆర్జిత సేవలు జరిగాయి. ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణ పుష్పార్చన, నిత్య కళ్యాణం ఆర్జిత సేవలు జరిగాయి. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఆర్జిత సేవల్లో పాల్గొన్న ఉభయ దాతలకు వేద ఆశీర్వాదం, శేష వస్త్రాలు అందజేసి, పెరుమాళ్ అంతరాలయ దర్శనాలు అధికారులు కల్పించారు.

వన్ ఇండియా త్రూ డిజిటల్ ఇండియా పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - విశాఖపట్నం: డిజిటల్ పరివర్తన, సామాజిక సమానత్వంపై జాతీయ చర్చకు ఒక మైలురాయిగా నిలిచే విధంగా ఏయూ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ మేక జేమ్స్ స్టీఫెన్ రచించిన "వన్ ఇండియా త్రూ డిజిటల్ ఇండియా" పుస్తకాన్ని న్యూఢిల్లీలో భారత ప్రధాన న్యాయమూర్తి (రిటైర్డ్) భూషణ్ రామకృష్ణ గవాయి విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమిత్ యాదవ్, ఐఏఎస్, అదనపు కార్యదర్శి కారలిన్ ఖోంగ్వార్ దేశ్‌ముఖ్, మెంబర్ సెక్రటరీ వి.అప్పారావు, డైరెక్టర్ మనోజ్ తివారీలు ఈ పుస్తకావిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా

గవాయి మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, సామాజిక న్యాయాన్ని విస్తరించడానికి, దీర్ఘకాలిక సామాజిక-ఆర్థిక అంతరాలను తగ్గించడానికి తోడ్పడే ఒక రాజ్యాంగ సాధనమన్నారు. ఈ సందర్భంగా ఆచార్య జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ మానవ గౌరవాన్ని పెంచినప్పుడే సాంకేతికతకు అర్థం ఉంటుందన్నారు. "వన్ ఇండియా త్రూ డిజిటల్ ఇండియా" అనేది డిజిటల్ ఇండియా మిషన్ సమానమైన సమ్మిళిత దేశాన్ని సాధించడానికి ఒక వాహనంగా ఎలా పనిచేయగలదో వివరించే ఒక దూరదృష్టి గల నమూనాను అందిస్తుందన్నారు. 25 సమగ్ర మాడ్యూళ్ళ చుట్టూ రూపొందించబడిన ఈ పుస్తకం కింది కీలక రంగాలను వివరిస్తుందన్నారు.

సామాజిక భవనాన్ని ప్రారంభించిన నగర మేయర్

విశాలాంధ్ర - వన్‌టౌన్: ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన 4వ జోన్ 37 వ వార్డు పరిధిలోని జబ్బరు తోట వద్ద సుమారు 42 లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించిన సామాజిక భవనం రెండవ అంతస్తును దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ చెన్న జానకిరామ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పన ప్రథమ కర్తవ్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు మౌలిక వసతుల పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు చేరువలో ఉంటుందన్నారు. ప్రజలకు మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు అందించడంలో పార్టీలకతీతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జబ్బరు తోటలోని ప్రజల అవసరాల మేరకు సామాజిక భవనానికి అదనపు అంతస్తు నిర్మించి నేడు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. దక్షిణ నియోజకవర్గం పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, జబ్బరు తోటలో సామాజిక భవనాన్ని ప్రారంభించి ఇక్కడ ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు, జీవీఎంసీ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావు, సహాయక ఇంజనీరు, సచివాలయం కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జియోస్పేషియల్ టెక్నాలజీ వినియోగంపై వర్క్‌షాప్

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా జియో ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జియో స్పేషియల్ స్మార్ట్ థింకింగ్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్ అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు వర్క్‌షాప్ కన్వీనర్, జియో ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య పి.జగదీశ్వర రావు అన్నారు. గురువారం ఉదయం విభాగంలో ఏర్పాటు చేసిన విలేకరుల

సమావేశంలో కార్యక్రమ వివరాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 5,6 తేదీలలో ఈ వర్క్‌షాప్‌ను ఇస్రో సహకారంతో నిర్వహి స్తున్నామన్నారు. తొలిరోజున ప్రత్యేకంగా పాఠశాలల ఉపాధ్యాయులకు వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేసామన్నారు. దీనిలో పాల్గొనడానికి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను ఆహ్వానిస్తున్నా మన్నారు. వర్క్‌షాప్‌లో పాల్గొనే వారు ఎటువంటి ప్రవేశ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వారికి సదస్సు కిట్, భోజనం ఏర్పాటు చేస్తామన్నారు. ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. వర్క్‌షాప్‌లో భాగంగా రెండవ రోజున పాఠశాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని వారిలో అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన, ఆసక్తి పెంచే విధంగా ప్రత్యేక సాంకేతిక ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసే ప్రత్యేకమైన శాటిలైట్ నమూనాలు, ఇతర సాంకేతిక పరికరాలపై విద్యార్థులను అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. భవిష్యత్ తరాల కోసం సహజ వనరులను వారు పరిరక్షించుకోవడం, సంరక్షించుకునేలా ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం డిజిటల్ జియోస్పేషియల్ విద్యను వారి పాఠశాల విద్యలో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయుల కోసం తొలిరోజు వర్క్‌షాప్‌లో నిపుణుల ప్రసంగాలు ఏర్పాటు చేస్తామన్నారు. జియో ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు బృందం "ఊర్వికృతి" సభ్యులు సమన్వయం చేస్తున్నారు.

క్రోమాలో బ్లాక్ ఫ్రైడే సేల్‌లో 50 శాతం రాయితీలు

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశంలోని ప్రముఖ ఓమ్ని ఛానల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ అయిన క్రోమా తన వార్షిక బ్లాక్ ఫ్రైడే సేల్ ఆఫర్‌ను వర్గాలలో 50 శాతం వరకు ప్రకటించింది. క్రోమా యొక్క బ్లాక్ ఫ్రైడే సేల్ నవంబర్ 22న ప్రారంభమవుతుంది. నవంబర్ 30 వరకు కొనసాగుతుంది. స్మార్ట్‌ఫోన్‌లు మరియు ల్యాప్‌టాప్‌ల నుండి టీవీలు, వాషింగ్ మెషీన్‌లు, ఆడియో గేర్లు, గృహోపకరణాల వరకు, క్రోమా కొత్త సంవత్సరానికి ముందు స్మార్ట్‌గా షాపింగ్ చేయడానికి మరియు పెద్ద మొత్తంలో ఆదా చేయడానికి ప్రత్యేకమైన డీల్‌లను క్యూరేట్ చేసింది. మొబైల్ ఫోన్లు, టీవీలు, వాషింగ్ మెషిన్, ల్యాప్‌టాప్‌ల లో ఎంపిక చేసిన వాటిపై రాయితీ వస్తుందని క్రోమా సంస్థ ప్రతినిధి చెప్పారు.

బ్లాక్ ఫ్రైడే ఇప్పుడు భారతదేశం యొక్క అత్యంత ఎదురుచూస్తున్న షాపింగ్ వారంలో ఒకటి, మరియు ఈ సంవత్సరం మేము అర్థవంతమైన ధర తగ్గింపులు మరియు సులభమైన చెల్లింపు ఎంపికలపై దృష్టి సారించాము, తద్వారా వినియోగదారులు విశ్వాసంతో అప్‌గ్రేడ్ చేయవచ్చు" అని ఇన్ఫినిటీ రిటైల్ లిమిటెడ్ ప్రతినిధి చెప్పారు.